## రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం కమ్మెట గ్రామ తాజా మాజీ సర్పంచ్ తలారి తులసిరాజు ఉత్తమ సర్పంచ్ గా అవార్డుకు ఎంపిక



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం కమ్మెట గ్రామ తాజా మాజీ సర్పంచ్ తలారి తులసి రాజు ఉత్తమ సర్పంచ్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ ఎంపిక పత్రాన్ని హైదరాబాదులో అందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ తలారి తులసి రాజు మాట్లాడుతూ గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసినందుకు ఈ అవార్డు తమకు లభించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అందిపురం పెంటయ్య, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గోనే కరుణాకర్ రెడ్డి, ఏ. సురేందర్ రెడ్డి, ఏ. బాలకృష్ణ, వెంకటాపురం ఆంజనేయులు గౌడ్, అచ్చని రామచంద్రయ్య, రావులపల్లి వెంకటేష్, సిహెచ్. సంపత్ కుమార్, బహుజన సాహిత్య సాహిత్య అకాడమీ రాష్ట్ర అవార్డుల కమిటీ సభ్యులు కడమంచి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


## రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం కమ్మెట గ్రామ మాజీ సర్పంచ్ పట్లోళ్ల హనుమంత్ రెడ్డి సేవారత్న జాతీయ అవార్డుకు ఎంపిక




**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం కమ్మెట గ్రామ మాజీ సర్పంచ్ పట్లోళ్ల హనుమంత్ రెడ్డి సేవరత్న జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. గ్రామ సర్పంచ్ గా, గ్రామంలో అనేక సేవ, అభివృద్ధి కార్యక్రమాలు చేసినందుకు ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు బహు జన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ తెలిపారు. సోమవారం హైదరాబాద్ నగరంలోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో పట్లోళ్ల హనుమంత్ రెడ్డి అవా ర్డు ఎంపిక పత్రాన్ని అందుకున్నారు. కాగా డిసెంబర్ నెలలో తిరుపతిలో జరిగే ఆల్ ఆలిండియా బహుజన రైట్స్ 18వ నేషనల్ కాన్ఫరెన్స్ లో సేవారత్న జాతీయ అవార్డు అందుకుంటారు.

## గుండెపోటుతో వలస కార్మికుడు మృతి

**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** ఉపాధి కోసం వచ్చిన వలస కార్మికుడు గుండెపోటు తో మృతి చెందిన ఘటన మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామం పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ శుభాష్ గౌడ్ తెలిపిన వివరాలు ప్రకారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కాళిచరణ్ (35) ఉపాధి కోసం వారం రోజుల క్రితం ముప్పిరెడ్డిపల్లి కి రాగ ఆదివారం రాత్రి గ్రా మం పరిధి లోని చెంది మహేష్ కు చెందిన షాప్ వద్ద కూర్చొని ఉండగా గుండెపోటుకు గురై పడిపోయి మృతి చెందాడు. సోమవారం ఉదయం షాప్ యజమాని, గ్రామస్తులు వచ్చి చూడగా అప్ప టికే మృతి చెంది ఉన్నాడు.



పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలాన్ని ఎస్ఐ శుభాష్ గౌడ్ పరిశీలించి మృతదేహం ను తూప్రాన్ ప్రభుత్వ హాస్పిటల్ మార్చురికి తరలించారు. మృ తుడు బంధువులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## చందిప్ప మరకత శివలింగానికి పూజలు చేసిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ సతీమణి లావణ్య.

**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలం చందిప్ప గ్రామంలో వెలసిన మరకత శివలింగానికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ సతీమణి లావణ్య సోమవారం ఉదయం నాలుగు గంటలకు బ్రహ్మ ముహూర్తాన అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా లావణ్య మాట్లాడుతూ వెయ్యి సంవత్సరాల క్రితం చాణక్య రాజులు ప్రతిష్టించిన ఆకుపచ్చ శివలింగానికి పూజలు చేయడం అదృష్టంగా భావిస్తున్నారని చెప్పారు. మరకత శివాలయం చైర్మన్ గోపాల్ రెడ్డి ఆమెకు మరకత శివలింగం కలిగిన ఫోటోలు అందించారు. శాలువతో సత్కరించారు. లావణ్య స్నేహితురాలికి కూడా ఫోటో అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సేవకుడు మహిపాల్ రెడ్డి :మైనంపల్లి హనుమంత్ రావు

**- లక్ష్మి రాంరెడ్డి ట్రస్ట్ సేవలు ఎంతో మందికి ఆదర్శం. అభినందనీయం**



**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**



రాష్ట్ర సర్పంచ్ ల ఫోరమ్ మాజీ నాయకులు మహిపాల్ రెడ్డి వారి తల్లిదండ్రుల పేర నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు మరింతగా విస్తరించాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు అన్నారు.మహిపాల్ రెడ్డి వారి తల్లిదండ్రులు లక్ష్మి రాంరెడ్డి పేర ఏర్పాటు చేసిన ట్రస్ట్ ద్వారా మనోహరాబాద్ మండలం జీడిపల్లి గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు భోజనం ప్లేట్స్ పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ప్లేట్స్ పంపిణీ చేశారు. మహిపాల్ రెడ్డి సేవలు అన్ని గ్రామాలకు చేరేలా చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఫ్యాక్స్ డైరెక్టర్ జావీద్ పాషా,గడ్డి వెంకటేష్ యాదవ్, మల్లారెడ్డి, కౌశిక్ రెడ్డి,వెంకట్ రెడ్డి,నాయకులు గ్రామస్తులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన స్పీకర్



**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి 10** మండల కేంద్రమైన చౌటకూర్ గ్రామానికి చెందిన దివంగత మాజీ సర్పంచ్ భూంరెడ్డి బాల్ రెడ్డి కుటుంబాన్ని రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సోమవారం పరామర్శించారు.



బాల్ రెడ్డి గత నెలా 30వ తేదీన మృతి చెందారు. చౌటకూర్ లోని స్వగృహంలో దశదిన కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. దివంగత మాజీ సర్పంచ్ భూంరెడ్డి బాల్ రెడ్డి తనయుడు కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు బాల్ రెడ్డి గ్రామానికి చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. స్పీకర్ వెంట వికారాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శశాంక్ రెడ్డి, ఎంపీపీ మాజీ అధ్యక్షుడు భూంరెడ్డి సుభాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, కాంగ్రెస్ పుల్కల్ మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ రాంసాని రామచంద్రారెడ్డి, నాయకులు సరాఫ్ పల్లి రామచంద్రారెడ్డి, గుండన్నగారి శ్రీనివాస్ రెడ్డి, అందోల్ కృష్ణ, లక్ష్మారెడ్డి, గోవర్ధన్, రాములు, మె గులయ్య, శ్రీనివాస్ రెడ్డి మల్లికార్జున్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## జాతీయ సాహస శిబిరానికి తారా విద్యార్థిని



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేటకేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో హిమాచల్ ప్రదేశ్ లోని మనాలి లో జరిగే జాతీయ సాహస శిక్షణా శిబిరానికి తమ కళాశాలకు చెందిన శేరి శ్రీవిద్య ఎంపిక కావడం జరిగిందని తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ



తెలిపినారు.కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగే జాతీయ సాహస శిక్షణ శిబిరానికి తారా కళాశాలకు చెందిన శేరి శ్రీవిద్య ఎంపిక కావడం జరిగింది. ఈ శిక్షణ శిబిరం హిమాచల్ ప్రదేశ్ లోని మనాలి లో నవంబర్ 9 వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరుగుతుందని, ఈ శిక్షణా శిబిరానికి తమ కళాశాలకు చెందిన విద్యార్థినిని ఎంపిక చేసినందుకుగాను ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ చైర్మన్ మరియు వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కుమార్ సార్ గారికి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విద్యాసాగర్ సార్ గారికి కళాశాల మరియు అధ్యాపక బృందము తరఫున ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేసినారు. ఈ సాహస శిబిరానికి తెలంగాణ నుండి మొత్తం 20 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటున్నారని అందులో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఐదు మంది అమ్మాయిలు మరియు ఐదు మంది అబ్బాయిలు పాల్గొంటారని, అందులో తమ కళాశాలకు చెందిన విద్యార్థిని ఉండడం కళాశాలకే గర్వకారణమని తారా కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందము జాతీయ సాహస శిబిరానికి ఎంపికైన శ్రీవిద్యను అభినందించడం జరిగింది. ఈ జాతీయ సాహస శిక్షణా శిబిరంలో ట్రెక్కింగ్, రాక్ క్లైమ్బింగ్, రివర్ క్రాసింగ్, రాప్లింగ్ వంటి అనేక అంశాలలో ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణా శిబిరానికి తమ విద్యార్థిని ఎంపిక చేసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయ అధికారులు మరియు ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టర్ రామకృష్ణ గారికి కళాశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వాణి, డాక్టర్ జోష్ణ, ఇతర అధ్యాపక బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తారా కళాశాలలో వందేమాతర కార్యక్రమం



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా వందేమాతర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. జగదీశ్వర్ తెలిపారు.భారత జాతీయ ఉద్యమంలో వందేమాతర గీతం



ప్రధాన పాత్రను నిర్వహించిందని ,ప్రతి భారతీయుడి ఆత్మ ఈ వందేమాతర గీతం అని, ఉద్యమాన్ని ముందుకు నడిపించి భారతదేశానికి బ్రిటిష్ వారి నుండి స్వాతంత్రం రావడానికి ఒకరకంగా భారత జాతీయ ఉద్యమంలో ప్రజలందరినీ ఐక్యమత్యంగా నడిపింది ఈ వందేమాతర గీతం అని తెలిపినారు. ఈ వందేమాతర గీతం లో భారత సంస్కృతి, సంప్రదాయాలు ఉన్నాయని, ఇది యువతకు స్ఫూర్తిదాయకమై యువతలో జాతీయత భావాలు పెంపొందడానికి కారణం అవుతుందన్నారు. భారత స్వాతంత్రం ఉద్యమకారులకు చిన్న పెద్ద తేడా లేకుండా, అక్షరాశులు నిరక్షరాశు లు తేడా లేకుండా ప్రతి ఒక్కరి హృదయంలో ఈ గీతము నుండి స్ఫూర్తిని పొంది భారత స్వాతంత్ర ఉద్యమాన్ని ముందుకు నడపడంలో వందేమాతర గీతానికి ప్రాధ ప్రధాన పాత్ర ఉందని సందేహం లేదన్నారు. కావున యువత స్వాతంత్ర సమరయోధుల యొక్క ఆశయాలను ముందుకు తీసుకుని పోయి, సమ సమాజాన్ని నిర్మించి భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిపే బాధ్యత తీసుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు, బోధన మరియు బోధ నేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కష్టపడి పండించిన పంటను దళారులకు అప్పగించొద్దు

**- టీజీ ఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి**

**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:** కంది,సంగారెడ్డి మండలాలలో వనకాలం వడ్ల కొనుగోలు కేంద్రాలను టిజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు,ప్రతి రైతు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు,కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు అప్పగించొద్దని,తెలంగాణ ప్రభుత్వం వడ్లకు మద్దతు ధర ఇస్తుందని,ఏ గ్రేడ్ 2389, సాధారణ రకం గ్రేడ్ 2369, సన్నవడ్లకు 2389 బోనస్ 500, మొత్తం 2889 గా ఇస్తుంది,కావున ప్రతి ఒక్క రైతు వడ్ల కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని వారు అన్నారు,బోనస్ కు కావలసిన పత్రాలు, కొత్త పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్ బుక్, ఆధార్ కార్డ్ ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచందర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు



గౌడ్,ప్రభాకర్ రెడ్డి,తాళ్లపల్లి మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్,మాజీ ఉపసర్పంచ్ హషం,లక్ష్మారెడ్డి, ప్రభుత్వ



అధికారులతో పాటు, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

